"మధురమైన పిల్లలూ - మీ ఈ జన్మ చాలా అమూల్యమైనది, ఎందుకంటే ఈ సమయంలో స్వయంగా తండ్రి మీ సేవను చేస్తున్నారు, లక్ష్యమనే సబ్బుతో మీ వస్త్రాలను శుభ్రం చేస్తారు"

ప్రశ్న:- ఎవరైతే అల్లాను సృష్టి రచయిత అని అంటారో వారిని ఏ ప్రశ్న అడగాలి?

జవాబు:- వారిని అడగండి - అల్లా సృష్టిని రచించినట్లయితే మరి రచన కోసం వారికి స్త్రీ కావాలి, మరి అల్లా యొక్క స్త్రీ ఎవరు? గాడ్ ఫాదర్ అని అంటున్నప్పుడు మరి తప్పకుండా మదర్ కూడా కావాలి కదా. పిల్లలైన మీకు ఈ గుహ్య రహస్యం గురించి బాగా తెలుసు. అల్లా యొక్క స్త్రీ ఈ బ్రహ్మ. వీరు మీ పెద్ద తల్లి. ఈ విషయాన్ని మనుష్యులు అర్థం చేసుకోలేరు.

పాట:- ఈ ఆటనంతటినీ ఎవరు రచించారు... (కిస్నే యహ్ సబ్ ఖేల్ రచాయా...)

ఓంశాంతి. మనుష్యులెవ్వరూ ఈ పాట యొక్క యథార్థ అర్థాన్ని చెప్పలేరని పిల్లలకు తెలుసు. నాటకము తయారుచేసేవారు కూడా అర్థం చేసుకోరు. శాస్త్రాలు తయారుచేసినట్లుగానే పాటలను తయారుచేసేస్తారు. ఏమీ అర్థం చేసుకోరు. మీరు వేదాల గురించి - ఇవి ధర్మశాస్త్రాలు కావు అని అంటారు. వాటిని శాస్త్రాలు అని అంటారు కానీ అవి ధర్మ శాస్త్రాలు కాదు. ఇప్పుడు ధర్మ శాస్త్రాల ద్వారానైతే ఎంతో కొంత లాభము ఉండాలి. ధర్మ శాస్త్రం యొక్క అర్థాన్ని కూడా అర్థం చేసుకోరు. శాస్త్రము అనగా దాని ద్వారా ఏదో ఒక ధర్మ స్థాపన జరుగుతుంది, అది ఎవరో ఒకరి ద్వారా జరుగుతుంది. కావున అడగాలి - వేదాలు, ఉపనిషత్తులు ఏ ధర్మానికి సంబంధించిన శాస్త్రాలు? ఆ ధర్మాన్ని ఎవరు స్థాపించారు? వీటి ద్వారానైతే ఏ ధర్మము వెలువడదు. ఏ-ఏ ధర్మాలు ఉన్నాయి అన్నది కూడా అర్థం చేయించడం జరుగుతుంది. ఏ విధంగా వృక్షములో ముఖ్యమైనది కాండము, ఆ తర్వాత పెద్ద కొమ్మ ఉంటుంది, ఆ తర్వాత చిన్న-చిన్న కొమ్మలు-రెమ్మలు వెలువడతాయి. కావున పిల్లలకు అర్థం చేయించడం జరుగుతుంది - సర్వ శాస్త్రమయి శిరోమణి గీత అనే ఈ ధర్మ శాస్త్రం ఏదైతే ఉందో, అది కాండము వంటిది. ఆ తర్వాత మిగిలినవన్నీ రచన అయినట్లు. ఈ ఇస్లాములు, బౌద్ధులు, క్రిస్టియన్లు మొదలైనవారంతా కల్పవృక్షములోని కొమ్మలు (శాఖలు). గీతలో కూడా మనుష్య సృష్టి యొక్క వృక్షము అని రాయబడి ఉంది. కావున ఈ వృక్షం యొక్క రహస్యము బుద్ధిలో ఇప్పుడు కూర్చుంది. ఇందులో ముఖ్యమైనది కాండము - ఆది సనాతన దేవీ-దేవతా ధర్మము. ఈ వృక్షాన్ని మర్రి వృక్షముతో పోల్చడం జరుగుతుంది. అది చాలా పెద్దదిగా ఉంటుంది. వృక్షము ఎప్పుడైతే పాతదిగా అవుతుందో, అప్పుడు దాని కాండము కుళ్ళిపోతుంది, ఇక కొమ్మలు-రెమ్మలు మిగులుతాయి. ఇది కూడా అటువంటిదే. దీని కాండము అయిన దేవీ-దేవతా ధర్మం ఏదైతే ఉందో, అది ఇప్పుడు లేదు అని పిల్లలకు తెలుసు. పరమాత్మ 24 అవతారాలు తీసుకున్నట్లయితే వారు సర్వవ్యాపి కాలేరు. వారు అవతారాలు తీసుకుంటారు అన్నప్పుడు వారిని సర్వవ్యాపి అని ఎలా అంటారు? ఇది కొత్త విషయం కదా. ఇది ఎంత పెద్ద వృక్షము! కాండము లేనే లేదు. మేము ఆది సనాతన దేవీ-దేవతా ధర్మానికి చెందినవారము అని చెప్పే మనుష్యులు ఒక్కరు కూడా లేరు.

సత్యయుగాన్ని లక్షల సంవత్సరాలు వెనుకకు తీసుకువెళ్ళారు. దీని వలన ఎంత కష్టతరమైన విషయముగా అయిపోయింది! ఇప్పుడు మనుష్యులందరూ ఎంతో దుఃఖితులుగా ఉన్నారు. సుఖవంతులుగా ఎవరు ఉండగలరు? సన్యాసుల బుద్ధిలోకి కూడా ఈ పోలిక రాదు - ఇక్కడ కాకి రెట్ట సమానమైన సుఖము ఉంది మరియు అపారమైన దుఃఖము ఉంది. ఇది వారికి తెలియదు. మిమ్మల్ని అపారమైన సుఖములోకి మళ్ళీ తీసుకువెళ్తాను అని ఇప్పుడు తండ్రి తెలియజేస్తారు. ఈ సమయంలో తమ పాత్రను అభినయించి, అన్నీ చేసి గుప్తమైపోతారు. మామూలుగా పాత్రనైతే అందరూ అభినయిస్తారు. ఇస్లాములు-బౌద్ధులు మొదలైనవారందరూ గుప్తమైపోతారు, పైకి వెళ్ళిపోతారు. ఇది కూడా ఎవ్వరికీ తెలియదు. మనుష్యులకే అర్థం చేయించడం జరుగుతుంది. జంతువులకైతే చెప్పరు. మనుష్యుల జన్మ అందరికన్నా ఉన్నతమైనది అని అంటూ ఉంటారు. అది ఏ జన్మ? మనుష్యులదైతే చర్మం కూడా పనికి రాదు అని అంటారు. మళ్ళీ అంటారు - మనుష్య జన్మ ఉత్తమమైనది. వాస్తవానికి మీ ఈ జన్మ ఉత్తమమైనది ఎందుకంటే తండ్రి కూర్చొని మీ సేవను చేస్తారు. ప్రపంచములోని మనుష్యులకు ఈ జీవితము చాలా కనిష్టమైనది. మీకు తెలుసు - మనం కూడా మొదట ఛీ-ఛీగా, మురికి పట్టిన వస్త్రాల వంటి మనుష్యులుగా ఉండేవారము, ఇప్పుడు బాబా మన ఈ వస్త్రాలను

జ్ఞానం యొక్క లక్ష్యమనే సబ్బుతో శుభ్రం చేస్తారు మరియు ఇలా అంటారు - ఇప్పుడు మీ తండ్రిని స్మృతి చేయండి.

ఈ ప్రపంచములో తండ్రి గురించి ఎవ్వరికీ తెలియదు. తండ్రిని తెలుసుకుంటేనే పిల్లలుగా అవుతారు. శివునికి చెందినవారిగా, బ్రహ్మకు చెందినవారిగా అయినప్పుడే మనవలుగా పిలువబడతారు. బ్రాహ్మణులు కూడా రెండు రకాల వారు ఉన్నారు - ఒకరు ముఖ వంశావళి, ఇంకొకరు కుఖ వంశావళి. మీరు బ్రహ్మ ముఖవంశావళి అయిన బ్రహ్మకుమార-కుమారీలు. బ్రహ్మకు తండ్రి ఎవరు? శివబాబా. వారికి తండ్రి ఎవరూ ఉండరు. మిమ్మల్ని చదివించేవారు కూడా వారే. మీ గురువు కూడా వారే. ఇప్పుడు సమ్ముఖములో కూర్చున్నారు, తర్వాత గుప్తమైపోతారు. పతిత ప్రపంచాన్ని పావనముగా చేసి, దేవీ-దేవతా ధర్మాన్ని స్థాపన చేసి మిగిలినవారందరినీ ముక్తిధామములోకి తీసుకువెళ్తారు. 21 జన్మల సుఖాన్ని ఇచ్చారు, ఇంకేమి కావాలి! బాబా సదా సుఖవంతులుగా తయారుచేస్తారు. ఇకపోతే ఉన్నత పదవిని పొందేందుకైతే పురుషార్థము చేయవలసి ఉంటుంది.

శ్రీకృష్ణపురిని సుఖధామము అని అంటారు. శ్రీనారాయణుడి బాల్యాన్ని చూపించరు. శ్రీకృష్ణుడి స్వయంవరాన్ని చూపిస్తారు. ఒకవేళ రాధేతో స్వయంవరం జరిగినట్లయితే మరి వారి పేర్లు ఏమని మారాయి, అది చూపించరు. లక్ష్మీ-నారాయణుల గురించైతే మనుష్యులకు తెలియదు. వారి జీవిత చరిత్ర గురించి ఎవరికీ తెలియదు. మీరు ఇప్పుడు అర్థం చేసుకుంటున్నారు. చక్రంలో పూర్తిగా తిరిగినవారు కోట్లలో ఏ ఒక్కరో వెలువడుతారు. ఎవరైతే మొట్టమొదట పూజ్యుల నుండి పూజారులుగా అవుతారో, వారే భక్తి చేస్తారని మీకు తెలుసు. అందరూ భక్తులే. మనుష్యులు ఆవగింజల వలె ఉన్నారు. ఇప్పుడు పాపం అందరూ మృత్యువు యొక్క తిరగలిలో ఉన్నారని మీకు తెలుసు. ఇప్పుడు పిల్లలైన మీకు చాలా పెద్ద బుద్ధి లభించింది. 84 జన్మల చక్రాన్ని బుద్ధిలో ఉంచుకోవడం చాలా సహజము. ఇప్పుడు మనము బ్రాహ్మణులము. తర్వాత దేవతలుగా అవుతాము, తర్వాత 84 జన్మలు తీసుకోవలసి ఉంటుంది. హమ్ సో యొక్క అర్థాన్ని కూడా పిల్లలకు అర్థం చేయించారు. హమ్ సో, సో హమ్ - అని ఇక్కడే గానం చేస్తారు. ఇతర ధర్మాలలో ఈ మాటే ఉండదు. ఓం అనగా భగవంతుడు అని భావిస్తారు. వాస్తవానికి ఓం అనగా అహం ఆత్మ. వారేమో ఆత్మయే పరమాత్మ అని తప్పుగా చెప్తారు. అచ్చా, ఆ తర్వాత ఏమిటి? మనం శరీరమైతే కాదు. పరమపిత పరమాత్మ అయితే ఈ విధంగా - అహమ్ (నేను) ఆత్మను, ఇది నా శరీరము అని అనలేరు. ఆ తండ్రి అంటారు - తప్పకుండా నేను ఆత్మనే, నేను ఈ శరీరాన్ని లోన్ గా తీసుకున్నాను. ఇది నా చెప్పు కాదు. నాకు కాళ్ళు లేవు. నా చరణాలకు పూజ జరుగదు. కృష్ణునికి చరణాలు ఉన్నాయి, నాకైతే లేవు. నేను ఉన్నదే నిరాకారుడిని. నిజానికి ఆత్మ కూడా నిరాకారియే. కానీ ఆత్మ 84 జన్మలలోకి వస్తుంది. నాకైతే శరీరము లేదు. నేను అశరీరిని. అశరీరిగా అయి నన్ను స్మృతి చేయండి అని మీకు కూడా చెప్తాను. బాబా వచ్చి ఉన్నారని మీకు తెలుసు. వారి పాత్ర ఏమిటి? పతిత సృష్టిని పావనముగా తయారుచేయడము. నిరాకారుడు తప్పకుండా ఏదో ఒక శరీరములోకి వచ్చి ఉంటారు. మనుష్యులకు తెలియని కారణముగా వారు మొదటి రాకుమారుడైన శ్రీకృష్ణుని పేరును వ్రాసేసారు. ఇప్పుడు శ్రీకృష్ణుడు ఇక్కడకు ఎలా రాగలరు? ఇది అర్థం చేసుకొని తర్వాత అర్థం చేయించాలి.

ఠాగూర్ మొదలైనవారు గీతను ఎంతగా మహిమ చేసేవారు! వాస్తవానికి ఇది శ్రీకృష్ణుని యొక్క అనేక జన్మల అంతిమ జన్మ, వీరిలో శివబాబా కూర్చుని గీతా జ్ఞానాన్ని వినిపిస్తారు. బాబా అంటారు - నేను చిన్న పిల్లవాడి తనువులో కూర్చొని ఎలా వినిపిస్తాను? తప్పకుండా అనుభవీ రథము కావాలి. డ్రామానుసారంగా నా ఈ రథము నిశ్చితమై ఉంది. తర్వాత కల్పములో ఇంకొక రథము తీసుకుంటానని కాదు. బ్రహ్మ ద్వారానే స్థాపన చేస్తారు. కల్పక్రితము కూడా బ్రహ్మకుమార-కుమారీలైన మీరు బ్రహ్మ ద్వారా వారసత్వాన్ని తీసుకున్నారు. ఇప్పుడు తండ్రి అంటారు - ఇతర సాంగత్యాలను తెంచి నాతో సాంగత్యాన్ని జోడించండి. నాకైతే ఒక్క శివబాబా, ఇంకెవ్వరూ లేరు. నీవే తల్లివి, తండ్రివి... ఎవరికైతే ఇంతటి మహిమ ఉందో, ఇప్పుడు మీరు వారి సమ్ముఖములో కూర్చున్నారు. వాస్తవానికి మనల్ని ఎవరు రచించారు అని ఆలోచించాలి. అల్లా రచించారు అని అంటారు. మరి తప్పకుండా అల్లాకు స్త్రీ కూడా ఎవరో ఉండి ఉంటారు? అల్లా అయితే నిరాకారుడు, మరి వారి స్త్రీ ఎక్కడి నుండి వచ్చారు? మీరు గాడ్ ఫాదర్ అని అంటారు, ఫాదర్ ఎల్లప్పుడూ రచయితగానే ఉంటారు. మదర్ యే లేకపోతే మరి వారిని ఫాదర్ అని ఎలా అంటారు? పిల్లలు పుట్టినప్పుడే ఫాదర్ అని అంటారు కదా. గాడ్ ఫాదర్ యొక్క స్త్రీ ఎవరు అన్నది ఎవరికీ తెలియదు. ఇవి అన్నింటికన్నా గుప్తమైన విషయాలు. ఆడమ్-బీబీ ఇరువురూ ఉన్నారు. వారిని ఆడమ్ అని అన్నట్లయితే సరస్వతిని బీబీ అని అనలేరు. ఆమె బీబీ అయినట్లయితే మరి ఆమె తల్లి ఎవరు? ఇవి బాగా అర్థం చేసుకోవలసిన విషయాలు. తండ్రే కూర్చొని అర్థం చేయిస్తారు. ఈ లెక్కన వీరు (బ్రహ్మ) నా ప్రేయసి అయినట్లు. వీరి ముఖము ద్వారా పిల్లలైన మిమ్మల్ని రచిస్తాను.

బ్రహ్మ తనువులోకి ప్రవేశిస్తాను. వారిని సంభాళించేందుకు మళ్ళీ జగదంబ నిమిత్తముగా అయ్యారు. ఆది దేవ్ బ్రహ్మ మరియు జగదంబ సరస్వతి. వీరు ఎవరు? వీరు బ్రహ్మ పుత్రిక అని వివేకం చెప్తుంది. మరి రచనను ఎలా రచించారు? బ్రహ్మ ద్వారా రచించారు కావున వీరు పెద్ద తల్లి అవుతారు. తర్వాత సంభాళించేందుకు మమ్మా కూడా ఉన్నారు, బాబా కూడా ఉన్నారు. మొదటి నంబరులో సరస్వతి వెళ్ళారు. జగదంబకు ఎంత మహిమ ఉంది! మనమే బ్రాహ్మణులుగా అయ్యామని ఇప్పుడు మీరు అర్థం చేసుకున్నారు. మనం ఈశ్వరుని ఒడిలోకి వచ్చాము. ఇందులో కూడా రెండు రకాలవారు ఉన్నారు - సొంత పిల్లలు మరియు సవతి పిల్లలు. ఒకే తల్లి పిల్లల్లో సొంత పిల్లలు మరియు సవతి పిల్లలు అన్న ప్రశ్నే తలెత్తదు. మరి ఇక్కడ సొంత పిల్లలు మరియు సవతి పిల్లలు అని ఎందుకు అంటారు? ఎవరైతే సొంత పిల్లలుగా అవుతారో వారు - మేము పవిత్రముగా అయి వారసత్వాన్ని తీసుకుంటామని ప్రతిజ్ఞ చేస్తారు అని చెప్తారు. కావున ఇటువంటి పవిత్రులే సింహాసనాధికారులుగా, వారసులుగా అవుతారు. సవతి పిల్లలు ప్రజలలోకి వెళ్ళిపోతారు. సొంత పిల్లలుగా కూడా చాలామంది అవుతారు, మళ్ళీ వారిలో కూడా నంబరువారుగా ఉంటారు. ఎవరు ఎంత పురుషార్థము చేస్తారో, అంతగా వారు తల్లిదండ్రుల సింహాసనముపై కూర్చుంటారు. మమ్మా, బాబా సింహాసనముపై కూర్చుంటారు కావున మనకు కూడా సింహాసనము లభించాలి. కానీ నంబరువారుగా అవుతారు. కావున ఇది యోగం యొక్క యాత్ర. బాబాను స్మృతి చేయాలి, స్వదర్శన చక్రాన్ని తిప్పాలి, తమ సమానముగా తయారుచేయాలి. తమ సమానముగా తయారుచేయడంలో శ్రమించవలసి వస్తుంది. కుమార్తెలు పరిచయాన్ని ఇచ్చి రిఫ్రెష్ అయ్యేందుకు తండ్రి వద్దకు తీసుకువస్తారు. బాబా చూస్తారు - ఎవరెవరు తండ్రి నుండి పూర్తి వారసత్వాన్ని తీసుకుంటారు, మిగిలిన అన్ని వైపుల నుండి మమకారాన్ని తొలగించి ఒక్కరి వైపు జోడిస్తారు? బాబా మనల్ని విశ్వానికి యజమానులుగా తయారుచేసేవారు అని తెలుసు. తండ్రి అంటారు, నేను మిమ్మల్ని స్వర్గానికి యజమానులుగా తయారుచేస్తాను. ఆపై ఇక సూర్యవంశీయులుగా అయినా అవ్వండి, చంద్రవంశీయులుగా అయినా అవ్వండి.

కావున తండ్రి తమకు తామే అన్నీ చేస్తున్నారు. తర్వాత గుప్తమైపోతారు. ఘడియ-ఘడియ అయితే అవతారం తీసుకోరు. వారికి తమకంటూ శరీరమే లేదు. వారు ఒక్కసారే వస్తారు. మీరైతే ఘడియ-ఘడియ ఒక వస్త్రాన్ని వదిలి మరొకదానిని తీసుకుంటూ ఉంటారు. నేను పునర్జన్మలలోకి రాను. ఎంత మంచి రీతిలో అర్థం చేయిస్తారు. ఇంతకుముందు ఈ విషయాలు బుద్ధిలో ఉండేవి కావు. అనాయాసంగా ఇంట్లో కూర్చుని ఉండగానే, మార్గంలో వెళ్తూ ఉండగానే, బాబా ప్రవేశించారు, ఆ తర్వాత తెలిసింది. ఇప్పుడు రోజు-రోజుకు ఈ విషయాలన్నీ బుద్ధిలో కూర్చుంటూ ఉంటాయి. నేను 7 రోజుల బిడ్డను, రెండు నెలల బిడ్డను అని అంటారు కదా. ఈ జ్ఞానమైతే క్షణములో కూడా లభించగలదు. ఎంతమంది పిల్లలు ఉన్నారు! ఇంతమంది పిల్లలు ఉన్న సత్సంగము ఇంకేదీ ఉండదు. ప్రజాపిత బ్రహ్మ మరియు జగదంబ కూడా ఆ తండ్రికి పుత్రుడు-పుత్రిక, వారు పతి-పత్ని కారు. పతి-పత్ని ఇంతమంది పిల్లలకు ఎలా జన్మనివ్వగలరు! కుఖ వంశావళి విషయమే కాదు. ఎవరైతే కల్పక్రితము మాత, పితలకు చెందినవారిగా అయి వారసత్వాన్ని పొందారో, వారే వస్తూ ఉంటారు. అంటు కట్టబడుతూ ఉంటుంది. ఇది తోట కదా. ఇప్పుడు దేవీ-దేవతా ధర్మానికి చెందిన పుష్పాలైతే లేరు. మిగిలినవారంతా ముళ్ళలా ఉన్నారు. గుచ్చుతూ ఉంటారు. ఇది ముళ్ళ ప్రపంచము. తండ్రి వచ్చి ముళ్ళ నుండి మొగ్గలుగా, మొగ్గల నుండి పుష్పాలుగా తయారుచేస్తారు. శ్రీమతముపై నడవకపోతే పడిపోతారు. వీరు వికారాల్లో పడిపోయారని బాబాకు అర్థమవుతుంది. ఇప్పుడు మీరు పతితుల నుండి పావనులుగా అవుతున్నారు. బాపూ గాంధీ కూడా పతిత-పావనుడినే స్మృతి చేసేవారు. సర్వ శక్తివంతమైన రాజ్యం ఉండాలని కోరుకునేవారు. దానినైతే తండ్రే స్థాపన చేస్తారు. ఇప్పుడు మనము ఈ కంసపురి నుండి కృష్ణపురిలోకి వెళ్ళాలని మీకు తెలుసు. భారత్ లో సత్యయుగము ఉండేది. లక్ష్మీ-నారాయణుల రాజ్యం ఉండేది. ఇది 5,000 సంవత్సరాల విషయము. 5,000 సంవత్సరాల కన్నా పాత వస్తువేదీ ఉండదు. లక్షల సంవత్సరాల వస్తువైతే ఏదీ ఉండదు. చూడండి, వృద్ధ మాతలైన మీరు మాత, పితల వద్దకు గుర్గావ్ నుండి వచ్చారు, వారి నుండి వారసత్వము లభించనున్నది. తండ్రి కూడా వృద్ధ మాతలను చూసి సంతోషిస్తారు. 5,000 సంవత్సరాల క్రితం కూడా వచ్చి వారసత్వాన్ని తీసుకున్నారు. అంతా పురుషార్థము పైనే ఆధారపడి ఉంది. వృద్ధ మాతలైన మీరు ఇంత జ్ఞానాన్ని తీసుకోలేరు. ఈ దాదా వృద్ధులే, కానీ చాలా బాగా చదువుతారు. యువతి అయిన సరస్వతి తల్లి బాగా చదువుతారని మీరు భావిస్తారు. అరే, వీరైతే బ్రహ్మపుత్రా నది. వీరైతే తప్పకుండా ఎక్కువగా చదువుతూ ఉండి ఉండవచ్చు కదా. వృద్ధాప్యములో ఉన్న వీరు అందరికన్నా చురుకైనవారు. ఆమె ఎంతైనా పుత్రిక. వృద్ధ మాతలకు కూడా ఇది చాలా సహజము. బాబాను స్మృతి చేస్తూ ఉండండి. ఓహో! శివబాబా, నేను బలిహారమవుతాను, మీరు సుఖధామానికి తీసుకువెళ్తారు! అంతే, కేవలం ఇటువంటి సంతోషములో ఉన్నా కూడా నావ తీరానికి చేరుకుంటుంది. ఎల్లప్పుడూ - శివబాబా అర్థం చేయిస్తారని భావించండి. వీరిని విడిచిపెట్టండి. శివబాబా వినిపిస్తున్నారు అనే భావించండి, అప్పుడు

బుద్ధియోగము శివబాబా వైపుకు వెళ్ళడం ద్వారా వికర్మలు వినాశనమవుతాయి. మమ్మా కూడా శివబాబా నుండే విని వినిపిస్తారు. సదా ఒక్క శివబాబా స్మృతే ఉన్నట్లయితే వికర్మలు వినాశనమవుతూ ఉంటాయి. అచ్చా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. సింహాసనాధికారులుగా, పక్కా వారసులుగా అయ్యేందుకు పవిత్రత యొక్క ప్రతిజ్ఞను చేసి సొంత పిల్లలుగా అవ్వాలి, ఇతర సాంగత్యాలను తెంచి ఒక్కరితోనే సాంగత్యాన్ని జోడించాలి.

2. తమ సమానముగా తయారుచేసే సేవను చేయాలి. ముళ్ళ నుండి మొగ్గలుగా, మొగ్గల నుండి పుష్పాలుగా తయారవ్వాలి మరియు తయారుచేయాలి. కొత్త వృక్షము యొక్క అంటు కట్టాలి.

వరదానము:- కర్మల గుహ్య గతి యొక్క జ్ఞాతగా అయి ధర్మరాజపురి శిక్షల నుండి రక్షించుకునే వికర్మాజీత్ భవ

శిక్షల అనుభవమునే ధర్మరాజపురి అని అంటారు, అంతేకానీ ధర్మరాజపురి అంటే ఏదో వేరే స్థానము కాదు, చివరిలో మనం చేసిన పాపాలే యమదూతల వంటి భయంకర రూపంలో ఎదురుగా వస్తాయి. ఆ సమయము పశ్చాత్తాపం మరియు వైరాగ్యం యొక్క ఘడియగా ఉంటుంది, చిన్న-చిన్న పాపాలు కూడా భూతాల వలే అనిపిస్తాయి. పశ్చాత్తాపముతో కూడిన ఆర్తనాదాలు చేస్తూ ఉంటారు, అందుకే ఆ శిక్షల ఫీలింగ్ నుండి రక్షించుకునేందుకు కర్మల గుహ్య గతి యొక్క జ్ఞాతగా అయి సదా శ్రేష్ఠ కర్మలను చేయండి మరియు వికర్మాజీతులుగా అవ్వండి.

స్లోగన్:- ఎవరైతే తనువు, మనస్సు, ధనముల ద్వారా తండ్రిపై పూర్తిగా బలిహారమవుతారో, వారే కంఠహారముగా అవుతారు.